


వైభవంగా ఆలయ వార్షికోత్సవం

నాదెండ్ల: చిలకలూరిపేట-నరసరావుపేట మార్గంమధ్యలో కనపర్రు బావి వద్ద ఉన్న వీరాంజనేయస్వామి ఆలయ 12 వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం ఆదివారం 504.80 అడుగుల వద్ద ఉంది. ఎస్ఎల్‌బీసీకి 400 క్యూసెక్కులు విడుదలవుతోంది.



నిత్యాన్నదానానికి విరాళం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గమ్మ సన్నిధిలో జరుగుతున్న నిత్యాన్నదానానికి గుడివాడకు చెందిన నల్లమోతు శ్యామలదేవి రూ. లక్ష విరాళాన్ని అందజేశారు.

న్యూస్‌రీల్

బాపట్ల చేరుకున్న ప్రత్యేక పరిశీలకులు మిశ్రా



బాపట్ల: ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించేందుకు ఏపీ ప్రత్యేక పరిశీలకులు రామ్మోహన్ మిశ్రా ఆదివారం బాపట్లకు చేరుకున్నారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళ సింగ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఎన్నికల పోలీస్ పరిశీలకులు కెప్టెన్ అయ్యప్ప, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మర్యాదపూర్వకంగా ఆయన్ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణ, ఏర్పాట్లపై రాష్ట్ర ప్రత్యేక, సాధారణ పరిశీలకులకు జిల్లా కలెక్టర్ నివేదిక అందించారు. ఆయన వెంట జిల్లా రెవెన్యూ అధికారి సీహెచ్. సత్తిబాబు, నోడల్ అధికారులు ఉన్నారు.

దుర్గమ్మ సేవలో విరూపాక్ష పీఠాధిపతి



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను గుంటూరులోని శ్రీ శృంగేరీ శ్రీ విరూపాక్ష శ్రీపీఠానికి చెందిన జగద్గురు గంభీరానంద భారతీ మహాస్వామి ఆదివారం దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన స్వామీజీకి ఈఓ కె.ఎస్.రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గంభీరానంద భారతీమహాస్వామి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయ ప్రాంగణంలోని జగద్గురు ఆదిశంకరాచార్యుల జయంతి నిర్వహిస్తున్న వేదిక వద్ద స్వామీజీకి యతీశ్వర పూజ, పాద పూజ నిర్వహించి దేవస్థానం తరఫున నూతన వస్త్రాలు, పండ్లను ఈఓ దంపతులు సమర్పించారు. స్వామీజీ భక్తులకు అనుగ్రహభాషణ చేశారు. వేద పండితులు స్వామిజీకి వేదస్వస్తి పలికారు.

మెప్మా ఆర్పీలపై ప్రలోభాల వల

తెనాలి: మెప్మాలో రిసోర్స్ పర్సన్స్ (ఆర్పీ)గా పనిచేస్తున్న కొందరు మహిళలకు ప్రలోభపెట్టేందుకు ప్రతిపక్ష కూటమి నేతలు చేసిన ప్రయత్నం విఫలమైంది. తెనాలి కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ ఇంటికి అతి సమీపంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రి ఇందుకు వేదికైంది. మధ్యాహ్నం కొందరు ఆర్పీలు అక్కడకు చేరుకున్నారు. ఆసుపత్రి ముందు తెనాలి మున్సిపాలిటీ అన్న నేమ్‌ప్లేట్‌తో పలు ద్విచక్ర వాహనాలు ఉండటం చూసి స్థానికులు మీడియాకు, పోలీసులకు ఫోన్లు చేశారు. అక్కడకు చేరుకున్న మీడియాతో మదర్స్ డే వేడుకలకు వచ్చామని ఆర్పీలు చెప్పారు. అప్పటికప్పుడు కేక్‌ను కూడా తెప్పించారు. అంతలో పోలీసులు రావటంతో చేసేదిలేక తిరుగుముఖం పట్టారు.

కేంద్రాల్లోకి మొబైల్స్ అనుమతించం

ప్రత్తిపాడు: పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్స్‌ను అనుమతించబోమని ప్రత్తిపాడు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పి. శ్రీకర్ తెలిపారు. నేడు జరగనున్న ఎన్నికలకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవాలని కోరారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదించిన గుర్తింపు కార్డు లేదా ఐడీ కార్డులను వెంట తీసుకువెళ్లాలని తెలిపారు. దివ్యాంగ ఓటర్లు ఓటు హక్కును సులభంగా వినియోగించుకునేలా వీల్‌చైర్స్ సదుపాయాన్ని కల్పించినట్లు వివరించారు. ప్రజలు ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఆర్‌ఓ కోరారు.

ఐదేళ్లలో వందేళ్ల ప్రగతి

ఒక్కసారి ఓటేసి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తే పేదల తలరాతలు మార్చేలా అభివృద్ధి .. మరొక్కసారి ముఖ్యమంత్రిని చేస్తే? ఇంకెంత! ఒక్కమాటలో చెప్పాలంటే కొండంత! ఐదేళ్ల పాలనలో పేద, మధ్యతరగతి ప్రజల తలరాతల్ని శాశ్వతంగా మార్చే ఆర్థికాభివృద్ధి, ముప్పూటలా కడుపునిండా తినేంత ఆహార సమృద్ధి, బిడ్డలు ఉన్నత చదువులు చదివేంత విద్యా వసతులు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో వారి భవిష్యత్తుకు బాటలు పడే పారిశ్రామికాభివృద్ధి జిల్లాలో సాధ్యమైంది. ఆరోగ్యశ్రీ బలోపేతంతో వైద్యంలోనూ విప్లవాత్మక మార్పులు, పేదలకు కార్పొరేట్ వైద్యం, ఇంటి ముంగిట్లో మెరుగైన వైద్యసేవలు అందాయి. రైతు భరోసా కేంద్రాలతో అన్నదాతలకు సాగు కష్టాలు తప్పాయి. ఉచిత పంటల బీమా, పెట్టుబడి సాయంతో రైతు పంటల సాగు కోసం ప్రైవేటు వడ్డీ బాధ తప్పింది. ఉన్న ఊర్లోనే ఎరువులు, విత్తనాలు, పంట కొనుగోలుతో రైతు రాజుగా బతికాడు. అన్ని పథకాల్లోనూ అక్కాచెల్లెళ్లకు అగ్ర తాంబూలం ఇవ్వడంతో బతుకు నావకు చుక్కానీగా మారారు. కుటుంబాన్ని నడిపే వారికి ఆర్థిక స్వావలంబనతో ఇంటికి మహరాణుల్లా మారారు . తెలతెలవారగనే అవ్వా తాతలకు పింఛన్ కానుక ..వికలాంగులకు భరోసా.. ఒకటా.. రెండా! వెరసి అన్నిరంగాల వారికీ అన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందించిన గురి తప్పని లక్ష్యం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సొంతం. మరొక్క అవకాశం ఇస్తే.. అన్ని రంగాల్లోనూ పరిపూర్ణ సమగ్రాభివృద్ధికి బాటలు. ఆలోచించండి..అవలోకించండి !

సాక్షి ప్రతినిధి, బాపట్ల



బాపట్ల కొత్త జిల్లాగా ఏర్పడ్డాక ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి పెట్టింది. జిల్లా సమగ్రాభివృద్ధికి పెద్దమొత్తంలో నిధులు మంజూరు చేసింది. ప్రభుత్వ చిత్తశుద్ధి, నేతలు, అధికారుల కార్యాచరణతో జిల్లా అన్ని రంగాల్లో ముందంజ వేసింది. వాటిని ఒకసారి పరిశీలిద్దాం.

పలు దేశాలకు గ్రానైట్ ఎగుమతులు

జిల్లాలో గ్రానైట్ పరిశ్రమ మరింత అభివృద్ధి చెందింది. అద్దంకి, పర్చూరు నియోజకవర్గాల్లో క్వారీలతో పాటు పరిశ్రమలు పెద్దఎత్తున వెలిశాయి. ఇక్కడినుంచి చైనాతో పాటు పలుదేశాలకు గ్రానైట్ ఎగుమతి అవుతోంది. ఏటా రూ. 1800 కోట్ల వ్యాపారం జరుగుతున్నట్లు అంచనా.

ఆక్వా ఉత్పత్తుల కేంద్రంగా జిల్లా



జిల్లాలో ఎనిమిది తీర మండలాల్లో 22 వేల ఎకరాల్లో ఆక్వా సాగులో ఉంది. ఏటా రూ. 782 కోట్ల మేర ఉత్పత్తులు ఉండగా రూ .500 కోట్ల మేర ఇతర దేశాలకు ఎగుమతులు జరుగుతున్నాయి. వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ అందిస్తోంది.

తీరంతో పర్యాటక వైభవం



జిల్లా పరిధిలో 74 కిలోమీటర్ల తీరప్రాంతాన్ని అభివృద్ధి చేస్తుండటంతో పర్యాటక రంగం అభివృద్ధి చెందింది. సూర్యలంక, చీరాల సమీపంలోని ఓడరేవు, రామాపురం తదితర బీచ్‌లకు రాష్ట్రవ్యాప్తంగానే కాక తెలంగాణా ప్రాంతం నుంచి పెద్దఎత్తున పర్యాటకులు తరలివస్తున్నారు. వీకెండ్స్‌లో సంఖ్య రెట్టింపుగా ఉంటోంది.

వైఎస్. జగన్ పాలనలో అభివృద్ధి ముఖచిత్రం



- చీరాల ఓడరేవు నుంచి పల్నాడు జిల్లా చిలకలూరిపేట వరకూ రూ. 900 కోట్లతో నాలుగు లైన్ల రహదారిని నిర్మిస్తున్నారు. ఇప్పటికే టెండర్లు పూర్తయ్యాయి. నిర్మాణం పూర్తయితే జిల్లాలో పర్యాటకం మరింత అభివృద్ధి చెందనుంది.
- రేపల్లె నియోజకవర్గంలోని నిజాంపట్నం వద్ద రూ. 451 కోట్లతో వేగంగా హార్బర్ రెండవ ఫేజ్ పనులు జరుగుతున్నాయి. ఇవి పూర్తయితే 500 బోట్లు నిలుపుకునే అవకాశం
- చీరాల ఓడరేవు వద్ద రూ. 450 కోట్లతో హార్బర్ మొదటి దశ పనులు మొదలు కానున్నాయి. పూర్తయితే 500 బోట్లు నిలుపుకోవచ్చు.



భట్టిప్రోలు మండలం వెల్లటూరులో జగనన్న కాలనీ

వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక జిల్లాలో 705 సూక్ష్మ, చిన్న పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. వీటికి ప్రోత్సాహకరంగా ప్రభుత్వం గడచిన నాలుగేళ్లలో రూ. 110.69 కోట్లు రాయితీల అందించింది.

- జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో ప్రభుత్వం సిమెంట్ రోడ్లు , డ్రైనేజీలను నిర్మించింది. మోపిదేవి వెంకటరమణ, నందిగం సురేష్‌లకు చెందిన రూ. 15 కోట్ల ఎంపీ నిధులతో ప్రభుత్వం సిమెంట్ రోడ్లు, కమ్యూనిటీ భవనాలను నిర్మించింది.
- బాపట్ల పట్టణంలో రూ. 50 కోట్లతో అన్ని రోడ్లను వంద అడుగులు విస్తరించి సుందరీకరణ పనులు పూర్తి చేశారు.

రూ. 550 కోట్లతో మెడికల్ కళాశాల

ప్రభుత్వం రూ. 550 కోట్లతో బాపట్లకు మెడికల్, నర్సింగ్ కాలేజీలను మంజూరు చేసింది. 55 ఎకరాల విస్తీర్ణంలో వీటిని నిర్మిస్తున్నారు. ఇప్పటికే 30 శాతం పనులు పూర్తయ్యాయి. 2025-26 నాటికి అడ్మిషన్లు మొదలుకానున్నాయి.

- రూ.జిల్లాలో రూ.885 కోట్లతో 4750 గృహాలను ప్రభుత్వం మంజూరుచేసింది. ఇప్పటివరకూ 2 వేల నిర్మాణం పూర్తయింది.
- రూ. 6 కోట్లు వెచ్చించి రైతులకు రాయితీకి విత్తనాలను అందించారు.
- రూ. 10 కోట్లతో ట్రాక్టర్లు, ఇతర యంత్ర పరికరాల మంజూరు.
- ఉద్యాన పంటలకు రూ. 11 కోట్లు రాయితీ
- మత్స్యకార భరోసా కింద రూ. 100 కోట్లు పంపిణీ
- మత్స్యకారులకు డీజిల్ సబ్సిడీ కింద రూ. 20 కోట్లు మంజూరు
- పశుగ్రాసం రాయితీ కింద రూ. 6 కోట్లు
- జల్‌జీవన్ మిషన్ కింద రెండు విడతల్లో రూ. 1040 కోట్లు కేటాయింపు ఇప్పటి వరకూ1, 43,497 కుళాయిల ద్వారా తాగునీరందించారు.

జిల్లాలో వివిధ పథకాల ద్వారా లబ్ధిదారులకు అందిన ఆర్థిక సహాయం

పథకం	లబ్ధిదారుల సంఖ్య	లబ్ధి పొందిన మొత్తం
ఆసరా	27,629	రూ.953.37 కోట్లు
అమ్మఒడి	1,16,019	రూ.489 కోట్లు
వైఎస్సార్ చేయూత	85,846	రూ.439.13 కోట్లు
జగనన్న వసతి దీవెన	30,611	రూ.29,16,45,000
జగనన్న విద్యా దీవెన	31,046	రూ.92,28,06,715
పింఛన్‌కానుక	2,35,791	రూ.2,668,23,06,500
రైతు భరోసా	1,92,037	రూ.1181కోట్లు
ఇన్‌పుట్ సబ్సిడీ	1,71,415	రూ.406.62 కోట్లు
ఉచిత పంటల బీమా	99,580	రూ.179.23 కోట్లు
తుఫాన్ పరిహారం	1,23,056	రూ. 115.85 కోట్లు
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	62,170	రూ.33.15 కోట్లు
ఆరోగ్యశ్రీ	1,37,421	రూ.331.83 కోట్లు
వైఎస్సార్ కల్యాణమస్తు		రూ. 12.09 కోట్లు
వైఎస్సార్ బీమా	2376	రూ.31,52,00,000
సున్నా వడ్డీ (మహిళలు)	31,764	రూ.166.60 కోట్లు
మత్స్యకార భరోసా	21,726	రూ.21.726 కోట్లు
మత్స్యకార డీజిల్ సబ్సిడీ	2663	రూ. 4.541 కోట్లు
మరణించిన మత్స్యకారులకు	13 కుటుంబాలు	రూ.1.30 కోట్లు.
వైఎస్సార్ పెన్షన్ కానుక	4,557 మందికి	నెలకు రూ. 1.25 కోట్లు
ఆక్వాకు విద్యుత్ సబ్సిడీ	2620 సర్వీసులు	రూ. 76 కోట్లు
పీఎంఎంఎస్‌వై	163 యూనిట్లు	రూ. 12.24 కోట్లు
గోరుముద్ద	76,975	రూ.3,15,38,76
జగనన్న విద్యాకానుక	111520	రూ. 26.77 కోట్లు
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	77718	రూ. 1.26 కోట్లు
సంపూర్ణ మిశ్రమ దాణా	5924	రూ.1.11 కోట్లు
పశుగ్రాస విత్తనాల సరఫరా	10768	రూ. 2.27 కోట్లు
పశుగ్రాస యంత్రాల పంపిణీ	111	రూ.15.8 లక్షలు
వైఎస్సార్ చేయూత పశువుల పంపిణీ	9214	రూ. 69.10 కోట్లు
మనబడి నాడు-నేడు	1433 పాఠశాలలు	రూ. 304.12 కోట్లు



నిజాంపట్నం హార్బర్

ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు వెచ్చించిన నిధులు

భవనాలు	మొత్తం	వ్యయం
గ్రామసచివాలయాలు	401	రూ.160.04 కోట్లు
రైతు భరోసా కేంద్రాలు	315	రూ. 66.40 కోట్లు
వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు	343	రూ.58.48 కోట్లు
బల్క్‌మిల్క్ సెంటర్లు	40	రూ. 7.20 కోట్లు
డిజిటల్ లైబ్రరీలు	128	రూ.20.49 కోట్లు
మొత్తం		రూ.312.61 కోట్లు

పేదల వైద్యానికి పెద్దపీట



- జిల్లాలో రూ. 15 కోట్లు వెచ్చించి ఏడు కొత్త పీహెచ్‌సీలను ప్రభుత్వం నిర్మించింది. మరో రూ. 10 కోట్లు ఖర్చు చేసి 34 పీహెచ్‌సీలను ఆధునీకరించింది. గడిచిన ఐదేళ్లలో 60 మంది కొత్త డాక్టర్లను, 43 మంది ఏఎన్ఎంలను నియమించింది. 343 డాక్టర్ వైఎస్సార్ హెల్త్ సెంటర్లను ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది. జిల్లాలోని బాపట్ల, చీరాల ఏరియా అసుపత్రులలో 24 గంటలు మెరుగైన వైద్యసేవల్ని అందిస్తోంది. మరో ఎనిమిది కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలోనూ వైద్య సేవలు అందిస్తోంది.
- జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా రెండు విడతలలో వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు వైద్య సేవలు అందించారు. రెండు ఫేజ్‌లలో 2,69, 495 మందికి పరీక్షలు నిర్వహించారు. 4223 మందికి వైద్యసేవలు అందించారు.
- జగనన్న కంటివెలుగు ద్వారా300 మందికి సర్జరీలు చేసి 29 వేల మందికి కంటి అద్దాలు అందజేశారు. జిల్లాలో 3,49, 767 మందికి ఆరోగ్యశ్రీ కార్డులు అందజేశారు. ఆరోగ్య ఆసరా ద్వారా 62,170 మందికి రూ. 33.15 కోట్లు ఖర్చు చేశారు.

ఆరోగ్య శ్రీ ద్వారా 1,37,421 మందికి రూ. 331.83 కోట్లు మేర వైద్యసేవలు అందించారు. వైఎస్సార్ ఆరోగ్య ఆసరా ద్వారా 62,170 మందికి రూ.33.15 కోట్లు, ఆరోగ్యశ్రీలో 1,37,421 మందికి రూ.331.83 కోట్లు ఖర్చు చేశారు.

వార్ వన్ సైడ్ !



కరణం వెంకటేష్



ఈపూరి గణేశ్



యడం బాలాజీ



పానెం చిన హనిమిరెడ్డి



కోన రఘుపతి



నందిగం సురేష్



వరికూటి అశోక్‌బాబు

సాక్షి ప్రతినిధి,బాపట్ల: సార్వత్రిక ఎన్నికల సమరంలో ప్రధాన పార్టీలైన వైఎస్సార్ సీపీ, టీడీపీ, కాంగ్రెస్‌ల తరపున పలువురు అభ్యర్థులు పోటీపడుతున్నారు. పోటీ మాత్రం వైఎస్సార్ సీపీ, టీడీపీ మధ్యే నెలకొంది. రెండు పార్టీలు పోరులో వైఎస్సార్ సీపీ అభ్యర్థులదే అన్ని చోట్లా పైచేయిగా ఉంది. సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనకు ప్రజాభిమానం కూడా తోడవ్వడంతో ఎన్నికల వార్ కూడా వన్‌సైడ్‌గా ఉంటుందని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి వస్తున్న స్పందన కూడా దీనికి అద్దం పడుతోంది.

- బాపట్ల పార్లమెంట్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ నందిగం సురేష్ పోటీ చేస్తుండగా టీడీపీ తరపున తెన్నేటి కృష్ణప్రసాద్ పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ కేంద్ర మంత్రి జేడీ శీలం పోటీలో ఉన్నారు.
- బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అధికారపార్టీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే కోన రఘుపతి పోటీ చేస్తుండగా టీడీపీ అభ్యర్థిగా వేగేశన నరేంద్రవర్మ, కాంగ్రెస్ అభ్యర్థిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంటా అంజిబాబు పోటీలో ఉన్నారు.
- చీరాల నుంచి వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా కరణం వెంకటేశ్ పోటీలో ఉండగా టీడీపీ అభ్యర్థిగా ఎం ఎం. కొండయ్య, కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ పోటీలో ఉన్నారు.
- పర్చూరు నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా ఎడం బాలాజీ పోటీ చేస్తుండగా టీడీపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పోటీలో ఉన్నారు.
- అద్దంకి నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పానెం చిన్న హనిమిరెడ్డి పోటీ చేస్తుండగా టీడీపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పోటీలో ఉన్నారు.
- రేపల్లె నుంచి అధికారపార్టీ అభ్యర్థిగా ఈవూరి గణేష్ పోటీ చేస్తుండగా టీడీపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ పోటీలో ఉన్నారు.
- వేమూరు నుంచి అధికారపార్టీ అభ్యర్థిగా వరికూటి అశోక్‌బాబు, టీడీపీ అభ్యర్థిగా నక్కా ఆనందబాబు పోటీలో ఉన్నారు.

ఓటేద్దాం.. పదండి !



సాక్షి ప్రతినిధి, బాపట్ల: సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు వేళ అయ్యింది. అటు పార్లమెంట్ తోపాటు జిల్లాలోని ఆరు అసెంబ్లీ స్థానాలకు సోమవారం ఉదయం 7 గంటలనుంచి సాయంత్రం 6 గంటల వరకూ పోలింగ్ జరగనుంది. అప్పటివరకూ క్యూలో ఉన్న ఓటర్లకు సమయంతో పని లేకుండా ఓటువేసుకొనే వెసులుబాటు కల్పించారు. బాపట్ల పార్లమెంట్‌కు అధికార వైఎస్సార్ కాంగ్రెస్, టీడీపీ, కాంగ్రెస్ ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులతో కలిపి మొత్తం 15 మంది పోటీలో ఉన్నారు. జిల్లాలోని బాపట్ల, రేపల్లె, వేమూరు, చీరాల, అద్దంకి, పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ప్రధాన పార్టీలైన వైఎస్సార్ కాంగ్రెస్, టీడీపీ అభ్యర్థులతో పాటు కొన్ని చిన్న పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు కలిపి 85 మంది పోటీలో ఉన్నారు. ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 6,29,794 మంది పురుషులు, 6,61,841 మంది మహిళలతో కలిపి మొత్తం 12,91,756 మంది ఓటర్లు ఉన్నారు. వీరంతా సోమవారం తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అయితే , బాపట్ల పార్లమెంట్ పరిధిలో ప్రకాశంజిల్లాలోని సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గం కూడా ఉంది. ఇక్కడ 2,14,638 ఓట్లు ఉన్నాయి. వీటితో కలిపితే బాపట్ల పార్లమెంట్ పరిధిలో మొత్తం 15,06,354 ఉన్నాయి. బాపట్ల జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పరిధిలో 1,510 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. ఇందులో 337 సమస్యాత్మకమైనవి ఉన్నాయి. వాటితో కలిపి మొత్తం 1030 పోలింగ్ బూత్‌ల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేశారు. పోలింగ్ కోసం 284 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించారు. 1510 పోలింగ్ బూత్‌లకు గానూ ఒక్కోచోట ఆరుగురు చొప్పున మొత్తం 9,060 మంది, మైక్రో అబ్జర్వర్లు 284 మందితో కలిపి మొత్తం 10,854 మందిని సిబ్బందిని నియమించారు. ఇక బందోబస్త్ కోసం 3,200 మంది పోలీసుల్ని నియమించారు. పోలింగ్ సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లాలో పోలీసులు భారీ భద్రత ఏర్పట్లు చేశారు.

పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా విధులు నిర్వహించాలి

జిల్లా ఎన్నికల అధికారి పి.రంజిత్ బాషా



పోలింగ్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి పి.రంజిత్‌బాషా, రిటర్నింగ్ అధికారి శ్రీధర్



పోలింగ్ సామాన్లు తీసుకునేందుకు వచ్చిన సిబ్బంది

బాపట్ల: పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా సమర్థంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి పి.రంజిత్ బాషా తెలిపారు. బాపట్ల హైస్కూల్ లో ఏర్పాటుచేసిన బాపట్ల అసెంబ్లీ నియోజక వర్గానికి చెందిన పోలింగ్ యంత్రాలు, సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి ఆదివారం పరిశీలించారు. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలోని స్ట్రాంగ్ రూములు, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.స్వేచ్ఛగా ఓటు వేసే పరిస్థితులు కల్పించామని, ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేసేలా చూడాలని జిల్లా ఎన్నికల అధికారి పి.రంజిత్‌బాషా చెప్పారు. ఎన్నికల్లో ముఖ్యమైన ఘట్టంలోకి వెళుతున్న అంశాన్ని ఉద్యోగులంతా గుర్తించి చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. రీపోలింగ్ జరగకుండా అధికారులు చూడాలన్నారు. వెబ్ క్యాస్టింగ్ ద్వారా నిరంతర నిఘా ఉంటుందన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజక వర్గాలకు వేర్వేరుగా పోలింగ్ యంత్రాలు ఉంటున్నాయనే విషయాన్ని పోలింగ్ సిబ్బంది గుర్తుంచుకోవాలన్నారు. ఓటింగ్ సరళిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రంలో పరిస్థితులపై దస్త్రాల్లో నిక్షిప్తం చేయాలన్నారు. పోలింగ్ సిబ్బంది నిష్పక్షపాతంగా పనిచేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్, అసెంబ్లీ నియోజకవర్గం ఆర్‌ఓ సీహెచ్ శ్రీధర్ తెలిపారు. ఓటింగ్ ప్రారంభానికి ముందుగానే విధిగా మాక్ పోల్ జరపాలని తెలిపారు. పోలింగ్ విధులు నిర్వహించే ఉద్యోగులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో చీరాల ఆర్‌ఓ జి.సూర్యనారాయణరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఘనంగా స్వామివారి కల్యాణం



నగరంపాలెం: స్థానిక బ్రాడీపేట 2/7వ అడ్డ రోడ్‌లోని గౌరీ విశ్వేశ్వరస్వామి వారి దేవాలయంలో స్వామివారి జన్మ నక్షత్రం పురస్కరించుకుని ఆదివారం కల్యాణోత్సవం నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు చేశారు. కల్యాణ ఉత్సవంలో యల్లాప్రగడ ప్రభాకర్‌శర్మ, పద్మజ, ఎన్వీ సుబ్బారావు, సుధారాణి, చింతలపాటి ఉమా మహేశ్వరరావు, హిమబిందు తదితర దంపతులచే అర్చక స్వామి విశ్వేశ్వర శర్మ కల్యాణం జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై, స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు జంధ్యాల సుబ్రమణ్యశాస్త్రి, మల్లిఖార్జునశర్మ, చక్రపాణి, గిరి, కల్యాణ్ పాల్గొన్నారు.

ఆసియన్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మెరిసిన షబీనా

హాంకాంగ్‌లో జరిగిన పోటీల్లో నాలుగు బంగారు పతకాలు కైవసం



జాతీయ పతాకంతో షేక్ షబీనా

తెనాలి: హాంకాంగ్‌లో జరిగిన ఆసియన్ ఎక్విప్డ్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ కమ్ ఆసియన్ యూనివర్శిటీ కప్-2024 పోటీల్లో తెనాలికి చెందిన పవర్‌లిఫ్టర్ షేక్ షబీనా మెరిసింది. ఈనెల 6నుంచి 11వ తేదీ వరకు జరిగిన ఈ పోటీల్లో చివరిరోజు జూనియర్ విభాగంలో పోటీపడిన షబీనా స్క్వాట్, బెంచ్‌ప్రెస్, డెడ్‌లిఫ్ట్‌లో బంగారు పతకాలను సాధించింది. మూడు విభాగాల్లో కలిపి టోటల్‌లోనూ మరో పతకంతో మొత్తం నాలుగు బంగారు పతకాలను సాధించినట్టు కోచ్ షేక్ సంధాని తెలిపారు. గత రెండేళ్లుగా పవర్‌లిఫ్టింగ్‌లో నిలకడగా విజయాలను సాధిస్తున్న షబీనా గత ఏడాది కేరళలో జరిగిన ఆసియా పవర్ లిఫ్టింగ్ పోటీల్లోనూ ఇదే రీతిలో నాలుగు బంగారు పతకాలను కైవసం చేసుకుంది. అంతకుముందు హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ ఎక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లోనూ మూడు బంగారు పతకాలు, రజత పతకం సాధించింది. అంతర్జాతీయ పోటీల్లో సత్తా చాటాలని అభిలషించిన షబీనా, ఆసియా పోటీల్లో వరుసగా రెండేళ్లు నాలుగేసి బంగారు పతకాలను గెలుచుకోవడం విశేషం.



అద్దంకిలో సామగ్రితో తరలుతున్న ఎన్నికల అధికారులు



చీరాలలో ఈవీఎంలను సరిచూసుకుంటున్న ఎన్నికల సిబ్బంది



సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు వెళ్తున్న సిబ్బంది

ఎన్నికల యుద్ధానికి సిబ్బంది సిద్ధం

ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగ వ్యవస్థ కలిగిన దేశం మనది. అలాంటి మన దేశంలో ఎన్నికల సమరం మామూలు విషయం కాదు. సోమవారం సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఆదివారం అద్దంకి, పర్చూరు, చీరాల నియోజకవర్గాల్లో ఎన్నికల సిబ్బంది, ఈవీఎంలు, వీవీ పాట్‌లు ఇతర సామగ్రితో వారికి కేటాయించిన పోలింగ్ స్టేషన్లకు తరలి వెళ్లారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. వెబ్ కాస్టింగ్ సిస్టంతో పోలింగ్ సరళిని పర్యవేక్షించనున్నారు. –సాక్షి నెట్‌వర్క్

అమరావతి అభివృద్ధిపై బాబు పాతపాటే

- విజయవాడ, గుంటూరుకు మొండిచేయి చూపేందుకా?
- రెండు నగరాల పరిసర ప్రాంతాలకు రిక్తహస్తమేనా
- 29 గ్రామాల్లో రియల్ వ్యాపారానికి ప్రణాళికే కదా
- గ్రీన్‌జోన్ పేరిట ఆనాడు టీడీపీ చేసింది అదేగా
- భవన నిర్మాణాలకు అనుమతులూ ఇవ్వలేదు
- ఆ అయిదేళ్లు నష్టపోయామని వాపోయిన నగరవాసులు
- అందుకే గుంటూరు, కృష్ణా జిల్లాల్లో టీడీపీకి దారుణ ఫలితాలు
- మళ్లీ మోసానికి తెరతీసిన చంద్రబాబు



సాక్షి ప్రత్యేక ప్రతినిధి: అమరావతి రాజధాని అభివృద్ధి పేరిట కృష్ణా, గుంటూరు జిల్లాల ప్రజలను మరోసారి మోసగించడానికి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తెరతీశారు. ముఖ్యంగా విజయవాడ, గుంటూరు నగరాలతో పాటు పరిసర ప్రాంతాల వారిని మోసపు మాటలతో మభ్యపెట్టే ప్రయత్నాలు ఆరంభించారు. గత సాధారణ, కార్పొరేషన్, మునిసిపల్ ఎన్నికల్లో రెండు నగరాలు, వాటికి చుట్టుపక్కల ఉన్న నియోజక వర్గాల ఓటర్లు తెలుగుదేశంకు గట్టిగా బుద్ధి చెప్పినా ఒక వేళ తమ కూటమి గెలుపొందితే అమరావతిని అభివృద్ధి చేస్తానంటూ మళ్లీ పాతపాటే పాడుతున్నారు. 2014–2019 మధ్య కాలంలో ప్రపంచం మెచ్చే రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దుతానంటూ ఓవైపు భ్రమలు కల్పిస్తూ మరోవైపు గ్రీన్‌జోన్ పేరిట విజయవాడ, గుంటూరు నగరాలతో పాటు పరిసర నియోజకవర్గాల ప్రగతిని దారుణంగా దెబ్బతీశారు. గ్రీన్‌జోన్ తమకు శాపంగా మారిందని అప్పట్లో మాజీ మంత్రి, సీనియర్ రైతు నాయకుడు వడ్డే శోభనాద్రీశ్వరరావు తదితరులు వేదికలపై నుంచి ఎలుగెత్తి చాటిన సందర్భాలు ఉన్నాయి.

వ్యాపార ఎత్తుగడలో భాగమే గ్రీన్‌జోన్ : రియల్ వ్యాపార ఎత్తుగడలో భాగంగా రాజధాని ప్రాంతంగా ఎంపిక చేసిన 29 గ్రామాల్లో చంద్రబాబు, తన కోటరీ రియల్ వ్యాపారం పెంచుకోవడానికి వీలుగా ఆనాటి ఏపీసీఆర్‌డీఏ పరిధిలో వ్యవసాయం పరిరక్షణ పేరిట గ్రీన్‌జోన్ ఏర్పాటు చేశారు. గుంటూరు, తెనాలి, సత్తెనపల్లి, గుడివాడ, నందిగామ, జగ్గయ్యపేట, నూజివీడు, గన్నవరం నియోజకవర్గాల పరిధిలోని 5,440 చదరపు కిలోమీటర్ల మేర ఈ జోన్ ఏర్పాటైంది. గ్రీన్‌జోన్ పరిధిలోని భూముల్లో భవన నిర్మాణాలకు అనుమతి ఉండదు. ఈ జోన్ పరిధిలో అనుమతించిన వాటిని మాత్రమే అభివృద్ధి చేయాల్సి ఉంటుందనే షరతు ఉండేది. క్యాపిటల్ జోన్ పరిధిలో ఉన్న భూములు విక్రయించాలన్నా, కొనుగోలు చేయాలన్నా స్థానిక ఎమ్మార్వో, సబ్ రిజిస్ట్రార్ల నుంచి నిరభ్యంతర ధృవీకరణ పత్రం (నో అబ్జక్షన్ సర్టిఫికెట్- ఎన్‌ఓసి) పొందాలి. ఈ నిబంధన తమను ఇబ్బందులకు గురిచేయడానికేనని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు కూడా.

గ్రీన్‌జోన్ వల్ల తగ్గిన స్థిరాస్తి వ్యాపారం

5,440 చదరపు కిలోమీటర్ల పరిధిలో గ్రీన్‌జోన్ ఏర్పాటుతో ఆ పరిధిలోని ప్రాంతాల్లో స్థిరాస్తి వ్యాపారం బాగా పడిపోయింది. నగర, పట్టణ, నివాస ప్రాంతాల్లో క్రయవిక్రయాలు సాగక యజమానులు ఇబ్బందులు పడ్డారు. తమ అత్యవసర పనులకు కూడా భూములను విక్రయించుకోలేని దుస్థితి భూయజమానులకు ఏర్పడింది. దీనిపై పలు రకాల ఆందోళనలు జరిగాయి. 1700కు పైగా అభ్యంతరాలు ఏపీసీఆర్‌డీఏకి అప్పట్లో అందాయి. గ్రీన్‌జోన్‌ను రద్దు చేయాలనే వినతులు వచ్చాయి. అగ్రికల్చర్ జోన్ 1,2,3 ల నుంచి తమ పరిధిలోని ప్రాంతాలను తప్పించాలని స్థానిక ప్రజాప్రతినిధులు భూ యజమానులకు మద్దతుగా పలుసార్లు ఉన్నతాధికారులకు సూచించారు. తమ రాజకీయ ప్రయోజనాలకు, పార్టీకి దీర్ఘకాలిక నష్టం వాటిల్లుతుందని తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు వాపోయారు కూడా. దీనిపై రైతుల సందేహాలను తీర్చుతామంటూ గుంటూరు, కృష్ణా జిల్లాల్లో అవగాహనా కార్యక్రమాలను అధికారులు నిర్వహించారు. గ్రీన్‌జోన్, అగ్రికల్చర్ జోన్‌ల మధ్య వ్యత్యాసం ఉందని, క్రమంగా అభివృద్ధి జరుగుతుందంటూ రైతులకు ఒప్పించడానికి అధికారులు చేసిన ప్రయత్నాలు సఫలం కాలేదు.

జగన్ సర్కారులో రద్దు

రాజధాని అమరావతి పరిధిలో ఉన్న గ్రీన్‌జోన్‌ను జగన్ సర్కార్ రద్దుచేసింది. ఈ నిర్ణయం వల్ల నివాస ప్రాంతాలకు 500 మీటర్లు దాటి కూడా అనుమతులు ఇవ్వడానికి సీఆర్‌డీఏకి అనుమతి లభించింది. ఈ నిర్ణయం వల్ల రాజధాని అమరావతిలో భూముల ధరలు బాగా పడిపోతాయని చంద్రబాబు, ఆయన బృందం తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. ఒకవేళ తాను అధికారంలోకి వస్తే అమరావతిని అభివృద్ధి చేస్తానని చంద్రబాబు వల్లెవేస్తున్నారు. కాగా గ్రీన్‌జోన్ కష్టాలు ఇంకా తొలగలేదని రైతులు అక్కడక్కడా వాపోతుండటం పరిశీలనాంశం. మళ్లీ రాజధాని అమరావతిని బూచిగా చూపించి ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో బాబుకు ఓటర్లు తమ ఓటుతో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు.

తమ భూముల ధరలు పెంచుకునేందుకే

తాడికొండ, పాత అమరావతి, పరిసర గ్రామాల్లో భూముల ధరలు తగ్గేలా, ప్రతిపాదిత రాజధాని గ్రామాల్లో భూముల ధరలు పెంచుకునేందుకు తమ ప్రాంతాలను గ్రీన్‌జోన్ పరిధిలోని తీసుకువచ్చారని రైతులు తీవ్రమైన ఆరోపణలు చేశారు. చంద్రబాబు మోసపు ఎత్తుగడలను గుర్తించినందునే రాజధాని పరిధిలోకి వచ్చే తాడికొండ నియోజకవర్గంలోని ఓటర్లు సైతం వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలిచారు. గుంటూరు, విజయవాడతో పాటు కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని మెజారిటీ స్థానాలు వైఎస్సార్‌సీపీకి దక్కాయి. గుంటూరు, విజయవాడ కార్పొరేషన్ల ఎన్నికల్లోనూ టీడీపీ మట్టి కరిచింది.

ఓటర్లలో చైతన్యం కోసం మోడల్ పోలింగ్ కేంద్రాలు

తెనాలి పట్టణం, మండలంలో ఏడు కేంద్రాలను ఏర్పాటు చేసిన అధికారులు



చినరావూరులోని ఆదర్శ పోలింగ్ కేంద్రం

తెనాలి రూరల్: ప్రజలందరూ పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ తమ ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం అధికారులు అన్ని చర్యలూ చేపడుతున్నారు. ముఖ్యంగా ఓటర్లలో చైతన్యం కలిగించడంతో పాటు ఓటింగ్ ప్రక్రియను ఆహ్లాదకరంగా మార్చేలా కొన్ని చోట్ల మోడల్ పోలింగ్ స్టేషన్లను సిద్ధం చేశారు. తెనాలి పట్టణంలో వివిధ ప్రాంతాల్లో నాలుగు ఆదర్శ పోలింగ్ కేంద్రాలు, రూరల్ గ్రామాల్లో మరో మూడు ఆదర్శ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. సుల్తానాబాద్‌లోని 54వ పోలింగ్ కేంద్రాన్ని యువజన మోడల్ పోలింగ్ స్టేషన్‌గా, ఐతానగర్‌లోని ఎన్‌ఎస్‌ఎస్‌ఎం హైస్కూల్‌లో పిఎస్ నెం 110ని పీడబ్ల్యూడీ మోడల్ పోలింగ్ కేంద్రంగా, ఎర్రబ్రిడి పోలింగ్ కేంద్రాన్ని మహిళా మోడల్ పోలింగ్ కేంద్రంగా, చినరావూరులోని వాసిరెడ్డి లక్ష్మీపతి మున్సిపల్ ప్రాథమిక పాఠశాలను ఆదర్శ పోలింగ్ కేంద్రంగా సిద్ధం చేశారు. ఆయా ఆదర్శ పోలింగ్ కేంద్రాల ద్వారా ఓటర్లను చైతన్య పరిచే విధంగా ఈ ఏర్పాట్లు చేశారు. ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా చలువ పందిళ్లనూ ఏర్పాటు చేశారు. పోలింగ్ బూత్‌లను ఆయా మోడల్ పోలింగ్ కేంద్రానికి తగ్గట్టుగా అలంకరించారు.

సార్వత్రిక ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

- సిబ్బంది నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహించాలి
- అధికారులకు సూచించిన ఎస్పీ వకుల్‌జిందాల్





మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ వకుల్‌జిందాల్

బాపట్ల టౌన్: సార్వత్రిక ఎన్నికలకు పటిష్ట బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. సోమవారం జరగనున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎన్నికల విధులపై పోలీస్ అధికారులు, సిబ్బందికి, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులకు, ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులతో పట్టణంలోని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలోని సమావేశ హాలులో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎస్పీ వకుల్‌జిందాల్ మాట్లాడుతూ ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా, నిబద్ధతతో, నిజాయితీగా నిర్వహించాలన్నారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూనే చిత్త శుద్ధితో విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే వారు ఓటర్లను సరైన పద్ధతిలో క్యూ లైన్లలో పంపాలని, ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతనే వారిని పోలింగ్ కేంద్రంలోకి అనుమతించాలన్నారు. పోలింగ్ కేంద్రం చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చేవారు తప్ప ఇతరులు ఎవరు ఉండకూడదని, వాహనాలు కూడా రావడానికి అనుమతి లేదన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి మాత్రమే పోలింగ్ కేంద్రంలోకి వెళ్ళి ఓటింగ్ జరుగుతున్న విధానాన్ని పరిశీలించడానికి అనుమతి ఉంటుందన్నారు. ఆ పోలింగ్ కేంద్రం పరిధిలో విధులు నిర్వహించే మొబైల్ పార్టీలు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌లలోని అధికారుల ఫోన్ నెంబర్లు తెలుసుకుని ఉండాలన్నారు. ఏవైనా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకునే అవకాశమున్నా, పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలు గుంపులుగా ఉన్నా వెంటనే మొబైల్ పార్టీలకు సమాచారం అందించాలన్నారు. వారు వచ్చి సమస్యను పరిష్కరిస్తారన్నారు. మొబైల్ పార్టీల్లో ఆయుధాలు కలిగిన పోలీసులు విధుల్లో ఉంటారని, వారికి అప్పగించిన మార్గంలోని పోలింగ్ కేంద్రాలకు తీసుకు వెళ్ళే ఈవీఎంలకు, పోలింగ్ సిబ్బందికి ఎస్కార్ట్ గా వెళ్ళి ఈవీఎంలను, పోలింగ్ సిబ్బందిని వారి పోలింగ్ కేంద్రాల వద్ద సురక్షితంగా దింపి, పోలింగ్ ముగిసిన అనంతరం తిరిగి బాపట్ల పట్టణంలోని బిఈసీ కాలేజీలో వాటిని సురక్షితంగా అప్పగించాలన్నారు. రాష్ట్రమంతా సెక్షన్ 144 సీఆర్‌పీసీ అమలులో ఉన్నందున ఐదుగురు కంటే ఎక్కువమంది గుమిగూడితే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టేందుకు ''సమర్థ'' మొబైల్ యాప్‌ను రూపొందించడం జరిగిందన్నారు. సమావేశంలో బాపట్ల డీఎస్పీ సిహెచ్.మురళీకృష్ణ, పట్టణ సిఐ యు.శ్రీనివాసులు, బాపట్ల రూరల్ స్టేషన్ సిఐ వై.శ్రీహరి, బాపట్ల రూరల్ సర్కిల్ సిఐ బి.హజరత్ బాబు, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులు, ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

చీరాలలో సమస్యాత్మక గ్రామాలివే

చీరాల: చీరాల నియోజకవర్గంలోని చీరాల మండలంలో 15 గ్రామ పంచాయతీలు, వేటపాలెం మండలంలో 9 గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలో 33 వార్డులు ఉన్నాయి. అయితే 2009లో 18 ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 2014 నాటికి 28కి చేరాయి. అయితే 2019లో చీరాల నియోజకవర్గంలో సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 111కి చేరాయి. ప్రస్తుతం 2024 సార్వత్రిక ఎన్నికలకు నియోజక వర్గంలో 167 పోలింగ్ కేంద్రాల ఎన్నికల్లో అత్యంత సమస్యాత్మక గ్రామాలు, పోలింగ్ కేంద్రాలను నిర్ధారించారు. అన్నదమ్ముల్లా కలిసి ఉండే గ్రామాలకు ఫ్యాక్షన్ సంస్కృతికి ఆజ్యం పోయడంతో ఎప్పుడు ఏ గ్రామంలో ఏ గొడవ జరుగుతుందోనని గ్రామాల్లోని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చీరాల మండలంలోని గవినివారిపాలెం, విజయనగర్‌కాలనీ, పాతచీరాల, చీరాలనగర్, కొత్తపాలెం, దేవినూతల, వాడరేవు, బోయినవారిపాలెం గ్రామాలను అధికారులు గుర్తించారు. అలానే వేటపాలెం మండలంలోని పందిళ్లపల్లి, పాపాయిపాలెం, చల్లారెడ్డిపాలెం, కొత్తరెడ్డిపాలెం, మంకెనవారిపాలెం, చీరాల పురపాలక సంఘంలో హారీస్‌పేట, జయంతిపేట, శృంగారపేట, ఉజిలీపేట, శాంతినగర్ తదితర ప్రాంతాలను సమస్యాత్మకంగా అధికారులు నిర్ధారించారు. ఈ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేకంగా ఎన్నికల అధికారులు వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశారు.

భగ్గుమన్న దళితులు



లక్ష్మీపురం: గుంటూరు తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి గల్లా మాధవి భర్త రామచంద్రయ్య నోటి దురుసుగా ప్రవర్తించారు. దళితుల పట్ల పరుష పదజాలంతో వ్యాఖ్యలు చేయడంతో వారు ఆందోళనకు దిగారు. పశ్చిమ నియోజకవర్గం కోబోల్డ్‌పేట ప్రాంతంలో దళిత వర్గాలకు సంబంధించి రామచంద్రయ్య రాత్రి అక్కడ చేరుకుని వారిపై ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేశారు. రామచంద్రయ్య వ్యాఖ్యలతో మండిపడ్డ స్థానికులు ఆదివారం రాత్రి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళనకు దిగారు. దళితుల ఓట్లు తనకు అవసరం లేదంటూ వారిపై నోరు పారేసుకోవడంతో దళిత వర్గాలు మనస్థాపాన్ని గురై ఆందోళన చేపట్టారు. సుమారు గంటన్నరకు పైగా ఆందోళన జరిగింది. రామచంద్రయ్య క్షమాపణలు చెప్పాలంటూ దళిత వర్గాల సభ్యులు ఆందోళనకు దిగి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దళితుల పట్ల టీడీపీ నేతలు చిన్న చూపుతో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. టీడీపీ అధినేత చంద్రబాబు దగ్గర నుండి ఆ పార్టీ కింద స్థాయినేతల వరకు దళితులంటే తొలి నుండి అవమానకరంగానే మాట్లాడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో సైతం చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దళితుల్లో పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా అని అన్న విషయాన్ని వారు గుర్తు చేశారు. విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ టీడీపీ అభ్యర్థిగా మాధవి, రామచంద్రయ్య క్షమాపణ చెప్పాల్సిందేనని తేల్చిచెప్పారు. పోలీసులు స్థానిక ఎన్నికల నేపథ్యంలో సహకరించాలని కోరడంతో వివాదం సద్దుమణిగింది.

పసిప్రాణాలను బలిగొన్న నిద్రమత్తు

- రాంగ్‌రూట్‌లో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన కారు
- అక్కడికక్కడే ప్రాణాలు విడిచిన చిన్నారులు



ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు చిన్నారులు సంధ్య, అశ్విని



ప్రమాదంలో గాయపడిన బాలికను పైకి లేపుతున్న స్థానికులు



సంఘటనా స్థలంలో ఢీకొన్న వాహనాలు

చినగంజాం: డ్రైవర్ నిద్రమత్తు ఇద్దరు చిన్నారుల ప్రాణాలను బలితీసుకుంది. హృదయ విదారకమైన ఈ సంఘటన చినగంజాం రొంపేరు వంతెన సమీపంలో ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసులు, హైవే సిబ్బంది అందించిన సమాచారం ప్రకారం ఆదివారం ఉదయం 7.45 గంటల సమయంలో ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా రాంగ్‌రూట్‌లో వస్తున్న కారు ఢీకొట్టిన సంఘటనలో ఇరువురు చిన్నారులు మృతి చెందగా ద్విచక్ర వాహనం నడుపుతున్న వ్యక్తికి కాలు విరిగింది. దీనికి సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే యల్లావుల వెంకటేశ్వర్లు ఉప్పుగుండూరులో స్వీట్లు తయారు చేసే పనిలో ఉంటున్నాడు. అతనిది బాపట్ల స్వగ్రామం కాగా 7 నెలలుగా ఉప్పుగుండూరులో నివాసముంటున్నాడు. అతనికి ముగ్గురు కుమార్తెలు యల్లావులు దేవి సంధ్య (12), జస్విత (9), అశ్విని (7) ఉన్నారు. ఆదివారం తన కుటుంబంతో కలిసి బాపట్లలో ఓటు వేసేందుకు బయలు దేరాడు. వెంకటేశ్వర్లు, అతని భార్య ఒక ద్విచక్ర వాహనంపై, మరొక ద్విచక్ర వాహనంపై అతనికి సోదరుడి వరుస అయిన వెంపరాల లక్ష్మణ్ అతనితో పాటు వెంకటేశ్వర్లు ముగ్గురు కుమార్తెలు బాపట్ల బయలు దేరారు. వారు రొంపేరు బ్రిడ్జి సమీపానికి వచ్చేసరికి చిన్నారుల తల్లిదండ్రులు ద్విచక్ర వాహనం వెనుకబడటంతో వారికోసం ఆగి వారు వచ్చిన తరువాత వీరి వాహనం బయలు దేరింది. అదే సమయంలో ఎదురుగా వస్తున్న కారు రాంగ్ రూట్‌లో వచ్చి రోడ్డుకు ఎడమవైపున ఉన్న వీరి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఆ సంఘటనలో యల్లావుల వెంకటేశ్వర్లు పెద్ద కుమార్తె దేవి సంధ్య, చిన్నకుమార్తె అశ్వినిలకు తీవ్రగాయాలయ్యాయి. మరొక కుమార్తె జస్విత సురక్షితం కాగా వాహనం నడుపుతున్న లక్ష్మణ్‌కు ఎడమ కాలు ఫ్రాక్చర్ అయింది. తీవ్ర గాయాలపాలైన ఇద్దరు చిన్నారులను చీరాల వైద్యశాలకు తరలించగా వారు అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. కాలు ఫ్రాక్చర్ అయిన లక్ష్మణ్‌ను మెరుగైన వైద్యచికిత్స నిమిత్తం గుంటూరు వైద్యశాలకు తరలించారు. పొన్నూరుకు చెందిన నరేంద్రరెడ్డి హైదరాబాద్‌లో న్యూట్రిషనర్‌గా పనిచేస్తూ ఆదివారం ఉదయం తన భార్య, చిన్నారితో కలిసి ఒంగోలులో ఓటు వేసే నిమిత్తం కారులో బయలుదేరాడు. రొంపేరు బ్రిడ్జి వద్దకు వచ్చేసరికి ఈ ప్రమాదం చోటు చేసుకుంది. వారు ముగ్గురు సురక్షితంగా ఉన్నారు. తమ ఇద్దరు చిన్నారులు తమ కళ్ల ముందే ప్రమాదానికి గురై చనిపోవడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ప్రమాదంలో చనిపోయిన చిన్నారులకు చీరాల వైద్యశాలలో పోస్టుమార్టం నిర్వహించినట్లు ఎస్‌ఐ ఎం.శ్రీనివాసరావు తెలిపారు.

● ప్రగతి ప్రతిబింబాలు


భట్టిప్రోలు మండలం వెల్లటూరులో జగనన్న కాలనీ


బాపట్ల జగనన్న కాలనీలో నిర్మాణంలో ఉన్న గృహాలు


నిజాంపట్నం హార్బర్


బాపట్ల ఏరియా వైద్యశాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చిన్న పిల్లల విభాగం



బాపట్లలో నాడు-నేడు కింద అభివృద్ధి చేసిన కొత్తపాలెం పాఠశాల


బాపట్లలో అభివృద్ధి చేసిన బాలికల పాఠశాల



ముత్తాయిపాలెంలో సచివాలయం


ఇంజనీరింగ్ కళాశాల వద్ద జీబీసీ రోడ్డు



బాపట్లలో చీలు రోడ్డు సెంటర్

వైఎస్సార్ సీపీ పాలనలో కొత్తగా ఏర్పడిన బాపట్ల జిల్లా ముఖ చిత్రం మారిపోయింది. జిల్లా కేంద్రంగా ఉన్న బాపట్ల పట్టణంలో పలు కార్యాలయాలు వెలిశాయి. కలెక్టర్ కూడా పట్టణంలోనే ఉండటంతో అభివృద్ధి శరవేగంగా పట్టాలెక్కింది. అద్దంలాంటి రోడ్లు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, నాడు నేడులో సుందరంగా మారిన పాఠశాలలతో జిల్లా కేంద్రం శోభాయమానంగా మారింది. అభివృద్ధి జిల్లా కేంద్రానికే పరిమితం కాకుండా గ్రామాలకు పాకింది. పలుచోట్ల జగనన్న కాలనీల నిర్మాణంతో ఊర్లు విస్తరించాయి. గ్రామాల్లోనే రైతుభరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు నిర్మించడంతో పట్టణానికి వలసలు తగ్గాయి.

– సాక్షి నెట్‌వర్క్

రేపల్లెవాడలో అభివృద్ధి జాడలు

- మారుతున్న పట్టణ రూపురేఖలు
- డివిజన్ కేంద్రంగా మారడంతో శరవేగంగా అభివృద్ధి
- రూ.2.25కోట్లతో ప్రధాన రహదారి విస్తరణ
- రూ.1.10కోట్లతో రైతు బజార్ నిర్మాణం


నిర్మాణంలో ఉన్న రైతు బజారు


రేపల్లె రెవెన్యూ డివిజనల్ కార్యాలయం

రేపల్లె రూరల్: సంక్షేమం, అభివృద్ధి ప్రధాన అజెండాగా సాగుతున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రేపల్లె పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. పాలన వికేంద్రీకరణలో భాగంగా బాపట్ల జిల్లా ఏర్పాటుతో పాటు రేపల్లెను రెవెన్యూ డివిజన్‌గా ప్రభుత్వం ఎంపిక చేయడంతో మహర్దశ పట్టింది. గత ప్రభుత్వాలలో నిర్లక్ష్యానికి గురైన రేపల్లె తీర ప్రాంతం అభివృద్ధి చెందాలంటే రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఎంపిక చేయాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున తీసుకెళ్లారు. అడిగిందే తడవుగా రేపల్లె, వేమూరు నియోజకవర్గాలలోని తొమ్మిది మండలాల్ని కలిపి రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఏర్పడటం, డివిజన్ స్థాయికి సంబంధించిన పలు ప్రభుత్వ కార్యాలయాలు వచ్చాయి. వివిధ మండలాల నుంచి ప్రజలు నిత్యం రేపల్లె పట్టణానికి వస్తుండటంతో రేపల్లె పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు శ్రీకారం చుట్టింది. దీంతో సుదీర్ఘకాల సమస్యలతో పాటు పలు అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయి.

అపర కర్మలకు రాణి సత్రం

అద్దె ఇళ్లలో ఉండేవారు పెద్దలకు అపర కర్మలు చేసుకునేందుకు ఇంటి యజమానుల నుంచి ఆటంకాలు ఏర్పడేవి. గతంలో రాణి సత్రంలో పురపాలక సంఘానికి నామమాత్రపు రుసుం చెల్లించి కర్మలు ఇక్కడే చేసుకునే వారు. శిథిలావస్థకు చేరిన రాణిసత్రాన్ని కూల్చివేసిన తరువాత దాని నిర్మాణం సంవత్సరాలుగా ప్రశ్నార్థకంగా మిగిలింది. దీంతో రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు చొరవచూపి సత్రం ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. రూ.40లక్షలతో రాణిసత్రం, దీని అనుసంధానంగా షాపింగ్ కాంప్లెక్స్‌ను పూర్తి చేశారు.

నిర్మాణంలో రైతుబజార్

డివిజన్ పరిధిలోని రేపల్లెతో పాటు కొల్లూరు, భట్టిప్రోలు, కొన్ని లంక గ్రామాలలో కూరగాయలతో పాటు అరటి, సపోట, జామ, మామిడి, తదితర పంటల్ని రైతులు సాగు చేస్తుంటారు. దళారీ వ్యవస్థతో గిట్టుబాటు ధరలేక ఇబ్బందులు పాలవుతున్న సమస్య నెలకొంది. రైతు బజారు ఏర్పాటు చేస్తే రైతులకు గిట్టుబాటు ధరతో పాటు వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు లభిస్తాయి. రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు చొరవతో పట్టణంలో పాత పండ్ల మార్కెట్‌లో రూ.1.10కోట్ల వ్యయంతో శంకుస్థాపన చేశారు. రైతుబజారు నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేలా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.


నెరవేరుతున్న కల



దళితుల సుదీర్ఘ కల నెరవేరడం ఎంతో ఆనందంగా ఉంది. సభలు, సమావేశాలు, చిన్నపాటి కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు పట్టణంలో ఓ వేదిక కావాలని 30సంవత్సరాలుగా పలువురు ప్రజాప్రతినిధుల్ని కోరాం. పలు ప్రభుత్వాలు మారినా సమస్య పరిష్కారం కాలేదు. రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు ప్రత్యేక చొరవ తీసుకుని సమస్యను సీఎం జగనన్నకు విన్నవించారు. పట్టణ నడిబొడ్డున రూ.1.15కోట్లతో అంబేడ్కర్ భవన నిర్మాణం ప్రశంసనీయం. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, ఎంపీ మోపిదేవి వెంకట రమణారావుకు రుణపడి ఉంటాం.

– గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్, న్యాయవాది, మున్సిపల్ వైస్‌చైర్మన్

రహదారి విస్తరణ భేష్



రేపల్లె మున్సిపాలిటీ ఏర్పడినప్పటి నుంచి సమస్యగా ఉన్న ఓల్డ్ టౌన్ రహదారి విస్తరణను వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పరిష్కరించడం అభినందనీయం. విస్తరణను తొలుత వ్యతిరేకించినవారే నేడు స్వాగతిస్తున్నారు. ఓల్డ్ టౌన్ గోల్డ్ టౌన్‌గా మారడానికి నాణ్యతతో నిర్మించబడిన రహదారి, సెంట్రల్ లైటింగ్‌లు కారణం. అద్దె ఇళ్లలో ఉండేవారికి రాణి సత్రం ఎంతగానో ఉపయోగంగా ఉంది.

–బొలిశెట్టి రవికుమార్, మెడికల్ షాప్, ఓల్డ్‌టౌన్

అంబేడ్కర్ భవన నిర్మాణం సాకారం

దళితులకు 30 సంవత్సరాల నుంచి కలగా ఉన్న అంబేడ్కర్ భవన నిర్మాణం పూర్తి కావస్తోంది. పట్టణ నడిబొడ్డులో నిర్మాణానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేయూతనిచ్చింది. రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు ముఖ్యమంత్రి వైఎస్ . జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రూ.1.15కోట్లతో రాష్ట్ర సాంఘికసంక్షేమశాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జునతో కలసి శంకుస్థాపన చేశారు. నాణ్యతాప్రమాణాలు పాటిస్తూ యుద్ధ ప్రాతిపదికన పనులు నిర్వహిస్తున్నారు.

గోల్డ్ టౌన్‌గా రూపుదిద్దుకుంటున్న ఓల్డ్ టౌన్



సమస్యలకు ఆలవాలంగా ఉన్న ఓల్డ్ టౌన్ గోల్డ్ టౌన్‌గా రూపాంతరం చెందుతోంది. ప్రధానంగా ఇరుకు రోడ్ల విస్తరణతో పాటు గుంతలమయంగా ఉన్న ప్రధాన రహదారి నిర్మాణం చేపట్టాల్సింది ఉంది. దీనికి ఆ ప్రాంతంలో కొంతమంది సుముఖత చూపకపోవడంతో సమస్య రోజురోజుకు తీవ్రతరం దాల్చింది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు చాలెంజింగ్‌గా తీసుకుని రహదారి విస్తరణ పనులకు శ్రీకారం చుట్టారు. ఆ ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు రూ.2.25కోట్లు కేటాయించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ 60 అడుగుల వెడల్పుతో ప్రధాన రహదారి నిర్మాణంతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. దీంతో చూపరుల్ని ఆకట్టుకుంటోంది. దీంతో ట్రాఫిక్ సమస్య సమసిపోగా రహదారి పనులు విస్తరించేందుకు అడ్డుపడినవారే నేడు భేష్ అనడం విశేషం.

కళకళలాడుతున్న అంబేడ్కర్ పార్క్



కోవిడ్‌తో పట్టణంలో మూతబడిన అంబేడ్కర్ పార్క్ రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు చొరవతో రూ.20లక్షలతో కొత్తగా ముస్తాబైంది. పార్కులో మౌలిక సదుపాయాలు, కొలను, అక్వేరియంలు ఏర్పాటుతో ప్రజల్ని ఆకర్షిస్తోంది.

పెమ్మసానికి దిమ్మతిరిగేనా..

- గుంటూరు లోక్‌సభ పరిధిలో మహిళా ఓటర్లే అధికం
- వైఎస్సార్ సీపీ నుంచి నలుగురు మహిళా అభ్యర్థులు
- అందరూ రాజకీయ నేపథ్యం ఉన్నవారే
- సామాజిక న్యాయం పాటించిన అధికారపార్టీ
- టీడీపీ నుంచి మహిళా అభ్యర్థి ఒక్కరే
- బాబు సామాజికవర్గం నుంచి నలుగురు పోటీ
- రాజకీయ చైతన్యం కలిగిన లోక్‌సభ స్థానంగా గుర్తింపు


కిలారి రోశయ్య


పెమ్మసాని చంద్రశేఖర్

సాక్షి, ప్రత్యేక ప్రతినిధి: కోటాను కోట్ల డబ్బులు ఉన్నాయని, ఎన్నిరకాల ప్రలోభాలకు గురిచేసైనా విజయం సాధించగలననే అహంకారంతో విర్రవీగుతున్న తెలుగుదేశం పార్టీ లోక్‌సభ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌కు ఓటర్లు కర్రుకాల్చి వాత పెట్టనున్నారనే అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. వైఎస్సార్ సీపీ, టీడీపీ, జనసేనల నుంచి లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలకు పోటీలోని అభ్యర్థుల రాజకీయ అనుభవం, కుటుంబ నేపథ్యం, సామాజిక స్థితిగతులను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతోందని పరిశీలకులు అంటున్నారు. ఏడు అసెంబ్లీ స్థానాలలో తాడికొండ, గుంటూరు వెస్ట్, గుంటూరు ఈస్ట్, మంగళగిరిల నుంచి వైఎస్సార్ సీపీ నుంచి మహిళలు పోటీలో ఉన్నారు. టీడీపీ తరఫున గుంటూరు వెస్ట్ నుంచి మాత్రమే మహిళకు అవకాశం ఇవ్వడాన్ని పరిశీలకులు గుర్తుచేస్తున్నారు. గుంటూరు లోక్‌సభ పరిధిలో 59 వేల మంది మహిళా ఓటర్లు అధికం. అభ్యర్థుల ఎంపికలో సామాజిక న్యాయం ఏమాత్రం పాటించలేదనే వ్యతిరేకత టీడీపీపై విభిన్న వర్గాల నుంచి వ్యక్తమవుతోంది. రాజకీయ చైతన్యం మెండుగా కలిగిన లోక్‌సభ స్థానంగా గుంటూరుకు గుర్తింపు ఉంది. గత ఎన్నికల్లోనూ గల్లా జయదేవ్ 4205 స్వల్ప మెజార్టీతో గట్టెక్కిన సంగతి తెలిసిందే.

ఏడింటిలో ఏ ఒక్కరికైనా...

తెలుగుదేశం పార్టీ అభ్యర్థులుగా పోటీపడుతున్న వారిలో గుంటూరు లోక్‌సభ స్థానానికి పెమ్మసాని చంద్రశేఖర్, మంగళగిరి నుంచి నారా లోకేష్, పొన్నూరు నుంచి ధూళిపాళ్ల నరేంద్రకుమార్, తెనాలి నుంచి నాదెండ్ల మనోహర్ (జనసేన)లు ఒకే సామాజికవర్గానికి చెందిన వారే. గుంటూరు వెస్ట్ నుంచి రంగంలో ఉన్న గల్లా మాధవి భర్త కూడా బాబు సామాజికవర్గీయుడే. ఆమెను కూడా పై కోటాకు చెందిన అభ్యర్థిగా పరిగణలోకి తీసుకోవాల్సిందేనని టీడీపీ వర్గీయులే అంటున్నారు. సాధారణంగా ప్రధానపార్టీలు గుంటూరు ఈస్ట్ నుంచి ముస్లింలకు అవకాశం కల్పిస్తుంటాయి. ఇక తాడికొండ, ప్రత్తిపాడు రిజర్వుడు స్థానాలు కావడంతో ఆ సామాజికవర్గాల వారికి ఇవ్వక తప్పదు. మొత్తం మీద ఏడింటిలో నాలుగు స్థానాలలో పోటీకి బాబు తమ వారికే అవకాశం ఇవ్వడాన్ని టీడీపీలోని ఇతర సామాజికవర్గాల వారు ముఖ్యంగా కాపులు తీవ్రస్థాయిలో వ్యతిరేకిస్తున్నారు. వైఎస్సార్ సీపీ నుంచి అభ్యర్థుల ఎంపికలో సామాజిక న్యాయం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. తాడికొండ, ప్రత్తిపాడుల నుంచి రిజర్వుడు, గుంటూరు ఈస్ట్ నుంచి ముస్లింలు పోటీలో ఉన్నారు. గుంటూరు లోక్‌సభ, పొన్నూరు అసెంబ్లీ స్థానాలకు కిలారు వెంకటరోశయ్య, అంబటి మురళీకృష్ణలు పోటీలో ఉన్నారు. వీరివురు కాపు సామాజికవర్గీయులు కాగా తెనాలి నుంచి అన్నాబత్తుని శివకుమార్ పోటీలో ఉన్నారు.

17.93 లక్షల ఓటర్లులో...

గుంటూరు లోక్‌సభ పరిధిలో 17,93,324 ఓటర్లు ఉండగా, ఇందులో పురుషులు 8,67,085, మహిళా ఓటర్లు 9,26,080 ఉన్నారు. అంటే 58,995 మంది మహిళా ఓటర్లు అధికం. వైఎస్సార్ సీపీకి మహిళా ఓటర్ల మద్దతు శాతం అధికమని వివిధ సర్వేలు ఇప్పటికే పలుసార్లు వెల్లడించాయి. మంగళగిరిలో 10,983, తెనాలిలో 9,167, ప్రత్తిపాడులో 8,993, పొన్నూరులో 8,627, తాడికొండలో 7,229, గుంటూరు వెస్ట్‌లో 7,118, గుంటూరు ఈస్ట్‌లో 6,878 మంది మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. మహిళ అభ్యున్నతి కోరుకుంటూ వారిని పలు పథకాల ద్వారా సహాయం అందజేస్తున్న జగన్ సర్కారు మహిళల పక్షపాతమనే ప్రత్యేక గుర్తింపు పొందింది. ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్లలో మెజార్టీ వైఎస్సార్‌సీపీ వైపు ఉన్నారని ఇప్పటికే అనేక సర్వేలు వెల్లడించాయి. వీటన్నింటనీ పరిగణలోకి తీసుకున్నట్లయితే టీడీపీ అసెంబ్లీ అభ్యర్థులతో పాటు లోక్‌సభ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌కు దిమ్మతిరిగే ఫలితాలు తప్పవని పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

వేలికి సిరా చుక్క...డిస్కౌంట్ అందుకో ఎంచక్కా

ప్రత్యేక డిస్కౌంట్లు ప్రకటించిన వ్యాపార సంస్థలు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): ఓటర్లల్లో ఓటింగ్ శాతాన్ని పెంచాలనే సదుద్దేశంతో కొన్ని వ్యాపార సంస్థలు ఓటు వేసిన వారికి తమ సంస్థల్లో ప్రత్యేకంగా డిస్కౌంట్లు అందిస్తున్నాయి. ఓటు వేసిన తర్వాత చేతికి ఉన్న సిరా చుక్క ఆధారంగానే ఈ డిస్కౌంట్‌ను అందజేస్తామని ప్రకటించారు.

- విజయవాడ బందరు రోడ్డులోని ఒక వస్త్ర దుకాణం (ఓకే సిల్క్)లో షాపింగ్ చేసిన వారి బిల్లులో ఏకంగా 20 శాతం డిస్కౌంట్ ఇస్తామని ప్రకటించారు. ఈ నెల 14, 15 తేదీల్లో (మంగళ, బుధవారాలు) ఈ డిస్కౌంట్ ఆఫర్ ఉంటుందని ప్రకటించారు. ఒక మనిషికి ఒక బిల్లుకే ఈ డిస్కౌంట్ ఆఫర్ వర్తిస్తుంది.
- నగరంలోని ప్రముఖ కంటి ఆసుపత్రి (వాసన్ ఐ కేర్) వారు ఓటు వేసి సిరా చుక్క చూపిస్తే తమ హాస్పిటల్‌లో కన్సల్టేషన్ ఉచితంగా అందించడమే కాకుండా తర్వాత అవసరమైన వైద్య పరీక్షలు (మెడికల్ టెస్ట్), శస్త్రచికిత్సలపై పది శాతం డిస్కౌంట్స్‌ను అందజేస్తామని ప్రకటించారు. విజయవాడ నగరంలోనే కాకుండా గాజువాక, గుంటూరు, కాకినాడ, నెల్లూరు, తిరుపతి, వైజాగ్ కేంద్రాల్లో సైతం ఈ డిస్కౌంట్స్ అందుబాటులో ఉంటాయని ప్రకటించారు.



ఓట్ల పండుగకు ఆహ్వానం



మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): మన ఇంట్లో శుభకార్యానికి బంధువులు, మిత్రులకు ప్రత్యేకంగా ఆహ్వానాలను అందిస్తుంటాం. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న అతి పెద్ద ఓట్ల పండుగకు ఆహ్వాన పత్రికలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. తెలుగు ఇంగ్లిష్ భాషల్లో ప్రత్యేకంగా రూపొందించిన పలు ఆహ్వాన పత్రికలు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌పై దర్శనమిస్తున్నాయి. భారత ఎన్నికల సంఘం వివిధ దశల్లో నిర్వహిస్తున్న ఎన్నికల్లో భాగంగా నాలుగో విడతలో ఆంధ్రప్రదేశ్‌లోని 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ సభ్యుల ఎంపికకు సోమవారం రాష్ట్రంలో ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో పాల్గొనేలా చేయాలనే ఉద్దేశంతో అనేక రకాలుగా కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రచారం నిర్వహించింది. సోషల్ మీడియాలో ఈ ఎన్నికల ఆహ్వానాలు ఆకట్టుకునేలా ఉన్నాయి. చాలామంది ఈ ఆహ్వానాలను తమ వాట్సాప్ స్టేటస్‌గా ఉంచారు.

టీడీపీ అభ్యర్థి అరవిందబాబు ఏడుపురాగం

కుటుంబ సభ్యుల మధ్య కూర్చొని వీడియో విడుదల

నరసరావుపేట: నరసరావుపేట అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఎన్నికల్లో గెలిచేందుకు ఏడుపు రాగం ఎంచుకున్నారు. మరికొన్ని గంటల్లో ఎన్నికల పోలింగ్ జరుగుతుండగా ఆదివారం సాయంత్రం సానుభూతి కోసం తన గృహంలో కుటుంబ సభ్యుల మధ్య కూర్చొని తనను గెలిపించాలంటూ ఏడుపు నాటకం ఆడారు. 2019లో తాను ఓడిపోయినప్పటి నుంచి ప్రజల మధ్యనే ఉంటూ ఎండనక, వాననక తిరిగానని పేర్కొన్నారు. తనకు అన్నీ దార్లు మూసుకుపోయి ఇక గెలవననే అభిప్రాయానికి వచ్చిన ఆయన చివరి అస్త్రంగా సానుభూతితో ఓటర్ల మనస్సు గెల్చుకోవాలనే ప్రయత్నంలో భాగంగానే ఈ వీడియో ప్రజలకు విడుదల చేశారని పలువురు ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.